చిన్నకథ

ప్రకృతికి పక్షపాతం లేదు. జీవాన్నీ ఇచ్చు, నీడికాంతులు ఎవరి పుణ్యాన్ని కొద్దీ ఉంచుతాయి. ఏర్లెపట్టు కాపాలా క్రొత్తుగేస్తుంటే ఏనులో మునిగిపోయారు ఎం. రాజారావు నేడు కూడ నిద్ర లేదింది. రాజారావు పై లంచు లోపి తమ గదిలో కిటికీ ఎగ్గిగి "బైనాక్యులర్సు" చేతపట్టుకొని నిలబడ్డారు. మొన్న నీ మధ్యనే రాజారావు జరుపుకున్న ఊరికి రెండవ జన్మదినోత్సవ సందర్భంలో భారత్ సైంటిఫిక్ కంపెనీ మేనేజింగు డైరెక్టరుగారు బహుమతి ఇచ్చిన బైనాక్యులర్సు అది.

"భీమన్నా—"

"బాబుగారూ"

"ఎట్టారా, దీంట్లో ఏం కనుపడ్తావదేం?"

"అదేంటి బాబుగారూ అసలేం కనబడ్డం లేదండి"

"బాగ్గా చీటి చిటేగా పూచేసినా"

భీమన్న రాజారావు నుంచుకొచ్చి చూచాడు.

"బాబుగారూ ముందేంలో మూతలాంటి దుంచండి అది తీసి చూస్తే."

"ఆ మూతా, ఎక్కడ? తీసెయ్యరా భీమన్నా"

"అలాగేనండి"

"ఆ నిజమేరా యిప్పుడు కనిపిస్తోంది, అదిగో ఒక ఆవు కనిపిస్తోంది రా"

"నిజంగానండి"

"అవున్రా, ఆ పల్లెలో పచ్చిక మేస్తోంది. రెండు గజాల దూరంలో వున్నట్టుంది రా. సరే భీమన్నా యింక నువ్వెళ్ళి నీ పని చూసుకో"

"అలాగేనండి"

ప్రభుత్వంవారు జమీలు తీసేసుకున్నా కాని బెంగవడి ముసలివాడు కాని జమీందారు భవనీపురం రాజావారి లోకరే. జమీ వ్యవహారాల్లో ఆయనకు చిన్నప్పటినుంచి ఆసక్తి వుండేది కాదు. ఆ పూళ్ళో యింకెవ్వరు జమీందార్లు లేనందున ఆయన రైతు బిడ్డలతోనే చేస్తుం చేశారు. ఆ ధోరణి నచ్చక యూ రాజారావి తండ్రి తరచుగ భార్యను దెప్పుతుండేవారట కూడానూ. కారణం: ఆమె రాజ కుటుంబాల్లోని పిల్ల కాదుట. యీ రాజారావికి మట్టి వాసనంటే మహా యిష్టం. తోటలు పెంచటమంటే తగని పిచ్చి. యీ వయస్సులోనూ క్రొత్త క్రొత్త బొమ్మలతో ఆడుకోవానికి మోజు పడతారు.

కదలకుండా మెదలకుండా పచ్చిక మేస్తున్న ఆవుని చూచి నిలుగెత్తి యింకోవేపు తిరిగారు రాజారావు. అకస్మాత్తుగా రాజారావి రెండో అబ్బాయి సుకుమార్ దృష్టిలో పడ్డాడు. ఆయన ఒకసారి ముఖం చిట్టించి "వీడిక్కడ డేం చేస్తున్నాడు?" అనుకున్నారు. రాజారావికి యీ చిన్న కొడుకుని చూస్తేనే చిరాత్తుకొస్తుంది. అతడు తన కళ్ళెదుట యింట్లో వుండటం ఆయనకు నుతరాయా గిట్టదు. ఒకసారి పట్టణం పంపించేశారు. "సుకుమారుడు" తండ్రి పంపిన డబ్బు చాలక యిష్టం వచ్చినట్లు ఖాతాలు పెంచి, క్రెడిట్ బిల్లులన్నీ కలిపి బ్రేండుచేసి తండ్రికి రిజిస్ట్రర్డు పోస్టులో పంపించాడు. యిక చేసేది లేక యింటి కొచ్చేయ్య మన్నాడు కొడుకును.

"ప్రొద్దున్నే వీడా పాలాలవైపు కెందు కెళ్ళి పట్టు" అనుకుంటూనే వున్నారు రాజారావు—లుంతలో ఒక పిల్ల—రూపురేఖలు సరిగా తెలియడం లేదు—ఆ పిల్ల సుకుమార్ కేసి రావడం, అతడు నవ్వుతూ చేతులు జాపటం, ఆ అమ్మాయి అతనిమీద ఒరిగిపోవడం, యిద్దరు కలిసి నవ్వులు, గుస గుసలు పోవటం—అంతా రెండు నిముషాల్లో జరిగిపోయింది. ఉగ్రుడై పోయాడు రాజారావు. పదుచు జంట చెట్టా పట్టాలు వేసుకుని దూరంగా సాగిపోయారు. రాజారావు బైనాక్యులర్స్ బల పీడ ఎట్టేశారు. "సన్నాసి—వీడికి లోడు 'యిడ' కూడానా? నేను కూడబెట్టిం దేమున్నది కనుక? చూడబోతే ఖర్చుపెడ్తారు. ఎక్కడన్నా కనీసం ఒక అక్క తీసుకొచ్చే పిల్లకోసం ఆలోచిస్తుంటే వీడు పాలాల గట్లమీద పడుచు పిల్లతో సరసాలా?" అలా అలా అనుకున్నారు రాజారావు. పైపు వెలిగించి అటు యిటు పచార్లు చేశారు కాసేపు.

ఖమ్మం జిల్లా కలెక్టర్ సతీమణి శ్రీమతి జె. ఏ. ధర్మరాజుగారి అధ్యక్షతను ఇటీవల ఖమ్మంమెట్టులో ఆంధ్ర మహిళామండలి సమావేశం జరిగినప్పటి ఛాయా చిత్రం

రాజావారి ఘన విజయం ★

ఆ తర్వాత 2.రాత్రుల వేళకు బోజనాదికాలకై రాజావారు నేడ దిగి వచ్చారు. క్రింద హాల్లో సోఫాలో పడుకుని ఏగిటి కలలు కంటున్నాడు సుకుమారుడు.

"సుకుమార్" అన్నారు రాజారావు చేత్తో నెమ్మదిగా కదుపుగా. ఉలికిపడి లేచాడు సుకుమార్.

"ఏం నాన్నా!" అన్నాడు. తండ్రి ఎదుటకు కోపంగా వున్నాడో వూహించలేకపోయినా, ఆ కోపం పోగొట్టే విధానాన్ని గురించి ఆలోచిస్తున్నాడు కుమారుడు. రాజారావు మాట్లాడలేదు.

"మబ్బు పట్టింది, వాన వస్తుందేమో" అన్నాడు సుకుమార్ తండ్రి ఆలోచనలు పెడత్రోవ పట్టించటానికి. కాని రాజారావు వాతావరణ ప్రసక్తిలో ధీమాత్రం ఆసక్తి చూపలేదు.

"సుకుమార్—ఎవరా అమ్మాయి?" ఉరుము లేని పిడుగు. అబ్బాయిగారు తబ్బిబ్బు కైనాడు.

"అమ్మాయి? అమ్మాయా? అమ్మా ఏంటి నాన్నా!"

"అవును అమ్మాయే, చెయ్యి పట్టుకు మామిడి తోపులోకి తీసికెళ్ళావే. ఆ అమ్మాయి ఎవరని అడుగుతున్నా?"

"ఓ.....ఓ—ఆ—అదా నాన్నా, అదా, ఆ సంగతా మీ రడిగేది, నేనే మీకు చెప్పాలను కుంటున్నా నాన్నా!"

"నాతో చెప్పా లనుకుంటున్నావూ? ఏవిట్రా చెప్పేది?"

"ఆ అదే నాన్నా, ఆ అమ్మాయి సంగతి, ఆ అమ్మాయి నా స్నేహితురాలు. నేను ఆ అమ్మాయిని....."

"ఎవర్రా అది?"

"హు.... ఇందుమూర్తి నాన్నా"

."ఎవరూ?"

"ఇందువదన నాన్నా.....వాళ్ళ నాన్న పేరు ఏదో మూర్తట.....పోర్టులో రోజున పుట్టిం దట నాన్నా, అందుకని ఆ పేరు పెట్టారట. వాళ్ళ నాన్నకు ఆ అమ్మాయంటే మహా యిష్టంట. పేరులో అతిశయోక్తి ఏం లేదు నాన్నా—నిజంగా....."

"యింతకీ ఆ పిల్ల ఎవరురా?"

"ఎంత తెలివిగలదని నాన్నా—చదువాట్టే లేకపోతేనేం. ఎంచక్కా పాడుతుంది. బొమ్మలు కూడ గీస్తుందట. రేపు తెచ్చి చూపిస్తానంది. ఎంత మంచిదని నాన్నా, మీరు చూస్తారుగా..."

"ఏవిట్రా పాడి—ఎవరంటే చెప్పవేం? ఏ వూరు? ఏ కెక్కడ కలిసింది?"

సుకుమార్ చిన్నగా దగ్గి గొంతు సవరించుకున్నాడు. "ఆ అమ్మాయి నాన్నా, మన శంకరం లేడూ, లయన స్నేహితుడి కూతురట. ఆయన్నింట్లోనే వుంటోంది నాన్నా!" సుకుమార్ వెకిలిగా తప్పు మాట్లాడలేని వెంగళాయి కాదు. కాస్త ఎక్కువ డే గుమ్మడి పాదు పిందెలేసింది కూడాను. సమయానికి శంకరం వెళ్ళిపోయాడు. రాజావారికి చెడ్డ దిగులేసింది. ఆ రాత్రి, చిన్న బిందంత వున్న గుమ్మడికాయ కాస్తా చిక్కిపోయి చిక్కిపోయి బఠాణీ గింజంత అయిపోయినట్లు కలకన్నా రాయన.

ఆ తెల్లవారి దంత ధావనం కానిస్తున్నారు రాజావారు. చేతిలో నీళ్ళు పోస్తున్నాడు భీమన్న.

"భీమన్నా—శంకరం ఎక్కడి కెళ్ళుంటాడంటావు?"

"తెలియ కేమండి బాబుగారు. పట్నంలో గాంధిపురంలో తిలక్ రోడ్డులో పదకొండో నంబ రిల్లండి."

"సరే, గుమాస్తాగారి నిటు పంపించు."

అప్పటి కప్పుడే భీమన్న చెప్పిన అడ్రసుకే రాజావారు శంకరాన్ని వెంటనే రావలసిందిగా టెలిగ్రాం పంపించారు. ఆ సాయంత్రానికే రాజావారికి శంకరం దగ్గరనుంచి "నేను రాను" అని జవాబుగా యింకో టెలిగ్రాం వచ్చింది. రాజావారికి కోపం వచ్చింది.

"భీమన్నా, పెట్టె సర్దరా. డ్రైవరుకు చెప్పరా యింకో గంటలో మెడ్రాసుకు బయలు దేరి వెళ్ళాలని. పెట్రోలు, ఆయిలు, గాలి—అన్నీ చూసుకు రమ్మను, మళ్ళీ బంకు దగ్గర నన్ను కూచోబెట్టుకుండా."

* * *

రాజావారు మెడ్రాసు వచ్చి మూడు రోజులైంది. ఆయనకు తోటపని తెలిసిన మనిషి, తన గుమ్మడికాయల భారం వహించగల వ్యక్తి ఏ అంగడిలోనూ దొరకలేదు. పైగా ఆ రోడ్డు, దుమ్ము, ఏదో కొంప ముంచుకుపోయే పని వున్నట్లు ఎప్పుడూ కంగారుగా పరిగెత్తే జనం, రంగు రంగుల చొక్కా వేసుకుని సిగరెట్లు కాల్చుకుంటూ విలాసంగా తిరిగే యువకులను చూస్తుంటే ఆయనకు బ్లడ్ ప్రెషర్ ఎక్కువైపోతోంది.

ఆ రోజు మబ్బు పట్టిందేమో, మధ్యాహ్నమైనా ఎండగా లేదు. రాజావారు బసచేసిన హోటలుకు దగ్గరగా ఒక నర్సరీ వుంది. దాన్ని చూసివచ్చమని రాజావారు డ్రైవరిని ఏలవకుండానే నడక సాగించారు. నడుస్తున్నాయన హఠాత్తుగా ఆగిపోయాడు. ఎదురుగా బస్సు స్టాపు దగ్గర సుకుమార్! నివ్వెరపోయారు రాజావారు. గబగబా రోడ్డుదాటి కొడుకును కలిసారు. తండ్రిని చూడగానే సుకుమార్ అంతగా కంగారు పడలేదు.

"ఆ—మీరా నాన్నా"

"ఏమిట్రా నువ్వేం చేస్తున్నా విక్కడ?"

"అది కాదు నాన్నా....."

"నువ్వు యిటు మెడ్రాసుకు గాని, అటు హైదరాబాద్‌కు గాని వెళ్ళటానికి వీల్లేదని చెప్పానా? చిలక్కి చెప్పినట్లు—"

"నిజమే నాన్నా కాని, మరి యిప్పుడు అర్జంటుగా మిమ్మల్ని చూడా లనిపించింది. నిజం నాన్నా అర్జంటు"

"నన్ను చూడ్డానికి వచ్చావా? అర్జంటా?"

"ఔను నాన్నా ఒక మాట చెప్పాలనీ....."

"మెడ్రాసు వచ్చింది మాటలు చెప్పటానికా? ఏమిట్రా ఆ మునిగిపోయే మాట?"

"మరి విని షాకయిపోకు గదా నాన్నా"

"షాకూ? షా కేమిట్రా? చెప్పరా సుకుమార్ లోందరగా చెప్పు. కొంపదీసి పందికొక్కు తేమన్నా?"

సుకుమార్ నాస్తవమైన ఆశ్చర్యంతో "పందికొక్కులేంటి నాన్నా?" అన్నాడు. రాజావారు "లేదు కాదురా ఒకే, గుమ్మడి పాదు బాగుందా, పిందెలేస్తే పుష్కలేనా, పెద్ద పిందె కేమీ కాలేదు కదా?" అన్నారు రాజావారు.

"గుమ్మడి పాదుకేం?—ఏమీ అయిపోలేదు"

రాజావారి గుండె కుదుటబడింది. కాని మళ్ళీ కొడుకుమీద కోపం వచ్చింది. "మరయితే నువ్వెందు కొచ్చినట్లు? అర్జంటు పనాటంటూ అబద్ధాలాడ్డానికా?"

సుకుమార్‌కి మాటు పెట్టేశాయి. జేబులోంచి చిన్న కాగితం తీసి దాన్ని తండ్రి చేతిలో పెట్టి "యిది చదువుకో నాన్నా" అని కిటికీలోంచి బస్సు ఎక్కి లంతర్ధాన మయ్యాడు. రాజావారు బిమ్మరపోయారు. చీటీ విప్పారు.

నాన్నగారికి,

మీకు కోపం వచ్చిందని కనిపెట్టి అంతమాత్రాన చెప్పకుండా వెళ్ళకు వుంటం? శంకరంగా రుంటే ఆరోజే వెళ్ళిపోయారు కాని ఇదు యిన్న రోజులుగా మీ పూళ్ళోనే వుంది. నా పరిస్థితి మీకే తెలుసు. వాళ్ళ నాన్న పేరే పెద్దిరెడ్డి పిన్నారు. వాళ్ళ నాన్న పేరే పెద్దిరెడ్డి పిన్నారు. యీ లోగ ఇబ్బందులు కలుగుకుంటారు. మీరా సంతోషిస్తా రనుకుంటాను. ఇంతేం ఎక్కువ లేదు.

మీ ప్రియ,
సుకుమార్"

పి. ఎస్. ఇదేమీ నాన్న కాలులో తిలకుటం బాగా లేదు. మీరు పూరు వెళ్ళితే కైర్లో వెళ్ళి కాలు నా పిస్తారా నాన్నా?

చీటీ చదివి రాజావారికి బుర్ర మెత్తపోయింది. కొడుకే తోపేస్తే ఏ తండ్రికి కడుపు మాడదూ? ఎటూ కదల్లేక చాలసేపు ఆ పేపర్ మెంటు మీదనే నిలబడిపోయారు. ఆ తర్వాత నెమ్మదిగా నర్సరీలోకి వెళ్ళారు. అక్కడ ధారీయాల రంగులు పరిశీలిస్తున్నారు. ఇంతలో "ఎవ రక్కడ?" ఎవరో అరవంలో అరిచారు. రాజావారు నిటారుగా నిలబడ్డారు. దూరానున్న తోటమాలి దగ్గరగా వచ్చాడు.

"ఏం చేస్తున్నా విక్కడ, పూలు కోస్తున్నావే" అన్నా డతడు అరవంలోనే. రాజావారికి నగం అర్థమైంది. సగం కాలేదు. ఇంతలో యింకో తోటవా డొచ్చాడు. "ఏ పూరయ్యా నీది? పల్లెటూరు నుంచేం?" అన్నాడా రెండోవాడు. తెలుగు విని తెప్పరిల్లినా, వాళ్ళ మాటలకు ఉడికిపోయారు రాజావారు. "ఏయ్—ఎవ రనుకుంటున్నారు, భవానీపురం జమీందారు పేరు విన్నారా మీరు?"

"ఏం? మీరు ఆయన బావమరుదులా" అన్నాడు ఒకడు. యిద్దరు కలసి పక పక నవ్వారు. రాజావారు నుండిపోయి "బావా కాదు—మరిది కాదు, రాజాగారిని నేనే" అన్నారు. వాళ్ళు ఇంకా నవ్వారు. ఇంతలో గేటు దగ్గర ఎవరిదో కారు ఆగింది. కారులోంచి దిగిన వ్యక్తి లోపలికి వచ్చాడు. పొడుగ్గా వున్నాడు. బట్ట తల కావడాన ఆయన నుదురు ఎక్కడ ఆఖరయ్యిందీ తెలియటం లేదు. ఖరీదైన సూటులో వున్నాడు. తన వేపుకే వస్తుండటం చూసి రాజావారు మరీ సిగ్గు పడిపోయారు. ఆగంతకుని చూసి తోటమాలీ లిద్దరు లేచి నిలబడ్డారు. "ఏమిట్రా?" అన్నాడాయన. తోటవాడు చేతులు నులుపుకుంటూ—

"యీయన నెవరో పూలు కొయ్యటోంటే అటకాయించినమండి అంటున్నాడు కదా తన భవనీపురం రాజావారంట— అదే నవ్వుతున్నా మండి" అన్నాడు.

"వారు నిజంగా రాజాగారేరా, మీ రదతలికి పోండి" అన్నా డాయన. తన మాన్యాన్ని రక్షించిన యీ కృష్ణపరమాత్మ ఎవరో రాజావారికి అంతు ఎట్టలేదు. ఇంతలో ఆయనే, "అలా బయటకు వెళ్దాం రండి" అన్నాడు. ఇద్దరు గేటు దాటారు. డ్రైవరు కారు తలుపు తీశాడు. ఇద్దరు ఎక్కగానే కారు సాగిపోయింది. కారు పోతుంటే, ఆయన రాజావారితో సంభాషణ కుపక్రమించాడు.

"నన్ను మీ రిదివరకు చూడలేదు. నా పేరు సత్యనారాయణమూర్తి. మీ సుకుమార్‌ను చూచాను. నాల చురుకైనవాడు. మా అనిడా అదే అంది"

"మా అబ్బాయి సుకుమార్‌ను గురించేనా మీరు మాట్లాడేది?"

"ఆ— మీ అబ్బాయే! మీరంటే అబ్బాయి నాల జడుస్తాడు. మీరు యిక్కడున్నారని చూపించి వెళ్ళిపోయాడు."

"వా డిందాక ఏదో బస్సు ఎక్కి వెళ్ళాడే"

"అహ యీ రోడ్డు చివరనే దిగి మళ్ళీ వెనక్కి వచ్చాడు"

"ఇంతకీ మీరూ....."

"ఆ, బావను, మా అమ్మాయే ఇందిమదన"

"ఓహో.....మీరూ....."

"'డాగ్ జాయ్' బిస్కెట్లు పేరు వినే వుంటారు. ఆ కంపెనీ మాదే"

"ఎట్లా, ఎట్లా—మా కుక్కలికి ఆ బిస్కట్లంటే మహా యిష్టం."

"చిత్రం, ఆ కంపెనీ నాదే. వేరే భాగస్తులు కూడా ఎవరూ లేరు. రెండు లక్షలు చేస్తుంది. మా దున్నది ఒక్కతే అమ్మాయి ఇందువదన. మీ అబ్బాయంటే మనసు పడింది. మీకు అభ్యంతరం అని విన్నాను—"

"అబ్బే—అబ్బే, మీ అమ్మాయిని నా కేం తెలుసు? అయితే ఏమన్నారూ, రెండు లక్షలు చేస్తుందా?"

"మొత్తానికి వీడి జాతకం మంచిదే! సన్నాసి—యీ సంగతి మొదటే చెప్తే కాదంటానా?" అనుకున్నారు రాజావారు.

"అతిశయోక్తి కాదు బావగారూ. లక్కిడి కది అభిమానిష్టం అనుకోండి. ఒక సంగతి. నాకు మగ పిల్లలు లేరు గదా, పేరిల్లుల్లు, దామవరులు లాంటి వాళ్ళు నూరా లేరు. అబ్బాయి ఇక్కడే వుంటుంటే, కంపెనీ వ్యవహారాలు చూసుకుంటుంటాడు. ఎప్పటికైనా అతడి రుజువాసే గదా" అన్నారు మూర్తిగారు. ఒక్కగా నొక్క కూతురునిచ్చి అత్తవారింటికి పంపించలేక ఆయన పాట్లు!

"అలాగె దనకేం, వాడి కిష్టమయితే నాదే మనుంది? మా పూళ్ళోనాడు నాకు చూసిపెట్టే వ్యవహారా లేమీ లేవులెండి, అయినా నేను మాత్రం మీమీదట్నే కనుడినా" అని నవ్వారా రాజావారు.

...పుడి భారం ఖాతి సుఖంగా, ఖాతి సౌకర్యంగా రీరుతుందని ఆయన వూహించలేదు. పైగా తన సుకుమారుడు యీ కుక్కల బిస్కట్ల కంపెనీ వ్యవహారాలు చూడుల కార్యదిష్టుడనీ అని అనుకోలేదు. అపత లాయన అపునంటుంటే, తను కాదనటం ఎలు కనుకున్నారు రాజావారు.

"మరి ముహూర్తం ఎప్పుడు పెట్టించ మంటారు?" అన్నారు మూర్తిగారు.

"మగ పెళ్ళవాళ్ళం, మాకు పెద్ద ఎసు లేమంటాయి, ఎప్పుడో మా వీలు చూసి తొందరగానే జరిపించెయ్యండి" అన్నారు రాజావారు.

నా స్మృతిపథంలో....

(4 వ పేజీ తరువాయి)

[illegible]

యీ పెళ్ళి ఎన్నాళ్ళో అవ చెయ్యటం ఆయన కిష్టం లేదు. దివ్యమైన సంబంధం మరి!

"మీ రీ హోటల్లోనేనా బస చేసినింది!"

"ఆ ఇక్కడే దిగుతాను.....మర్చిపోయా వింకో మాట! మీ స్నేహితుడు శంకరం, నా కవసరంగా కావాలండీ, ఏదో కాస్త చెప్పి తక్షణం మా వూరు పంపించే ఏర్పాటు చేద్దురూ...."

"ఓ—దానికేం!రేపు సాయంత్రానికల్లా మీ వూరొచ్చేటట్లు నేను చూస్తానుగా"

"సరే, రాత్రి రైల్లో వెళ్ళాను నేను. అబ్బాయి కనపడితే, కారు తీసి కెళ్ళమని చెప్పండి. హోటల్ మేనేజరుతో చెప్పివెళ్ళాను"

"దేనికండి మనకు రెండు కార్లుంటేనూ, పరేశిలండి అట్లాగే చెప్తాను"

రాజావారు సుఖంగా వూరు చేరారు. వెంయిట్టే దొర్లిపోయింది. అబ్బాయిగారి పెళ్ళయి రెండు వారాలవుతోంది. పైపు సీలుస్తూ పత్రిక చూస్తున్నారు రాజావారు.

"బాబుగారు టెలిగ్రామండి" అన్నాడు భీమన్న.

"చింపరా చింపు, ఎక్కడినుంచి"

"అలాగేనండి, ఇందండి బాబుగారు"

ఆ! ఫస్టు ప్రైజు వచ్చిందటరా ఫస్టు, నే చెప్పలా?"

"ప్రైజు జేమిటండి బాబుగారూ..."

"మన గుమ్మడికాయకురా ఫస్టు, ఫస్టు ప్రైజు" అన్నారు రాజావారు.

[illegible]

తేలి!" అన్నారు [illegible] "[illegible] అదా [illegible] వెళ్ళి [illegible] అవి "[illegible] ఇవ్వాలా [illegible] ఎవరు [illegible] ఇవ్వాలా [illegible] ఇవ్వాలా [illegible] ఇవ్వాలా